## మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

-- పెద్ద మున్సిపల్ హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీ



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23–ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాల పట్టణంలోని పెద్ద మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్న భోజన పథకం అమలు పరిస్థితిని పరిశీలించారు.మంత్రివర్యులు ఫరూక్ భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించి, విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడుతూ ఆయన తెలిపారు ?“తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలవుతోంది. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం” అని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజన నాణ్యతలో లోపాలు కనబడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. అనంతరం మంత్రివర్యులు విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఆహార రుచి, నాణ్యత, మెనూ అమలు అంశాలను సమీక్షించారు. పరిశుభ్రత విషయంలో రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, మున్సిపల్ హైస్కూల్ హెడ్ మాస్టర్, ఉర్దూ డిఐ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నంద్యాలలో కోటి సంతకాల ఉద్యమం



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23–ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నంద్యాలలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఉద్యమానికి నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్ వద్ద శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నాయకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వైస్ చైర్మన్ శ్రీధర్ మాట్లాడుతూ ?“మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు వైద్య విద్యను చేరువ చేయాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 17 కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారు. అందులో మొదటిదశలో ఐదు కళాశాలలు విజయవంతంగా ప్రారంభమై నేటికీ నడుస్తున్నాయి. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రైవేటీకరించే చర్యలు ప్రారంభించడం పేదల విద్యకు గట్టి దెబ్బ” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ నాయకులు మాట్లాడుతూ ?“ప్రభుత్వ నిధులతో నిర్మించిన మెడికల్ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం అనేది ప్రజావ్యతిరేక నిర్ణయం. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం కొనసాగుతుంది” అన్నారు.ఈ కోటి సంతకాల సేకరణ ఉద్యమం పూర్తి అయిన తర్వాత వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్‌ను కలసి ప్రజల అభిప్రాయాలను తెలియజేస్తారని తెలిపారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సాదిక్ బాష, సమ్మద్, ఆరీఫ్ నాయక్, కలామ్, బాషా, తమీమ్, మజీద్, నాయకులు అనిల్ అమృతరాజ్, మున్నయ్య, కన్నమ్మ, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, కత్తి శంకర్, దండే సుధాకర్, గన్ని కరీం, మాజీ మార్కెట్ చుమ్మ నాగన్న. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్: ప్రజల భద్రతకు భరోసా”---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23–నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ప్రజల భద్రత కోసం విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని ఆదేశించారు.



జిల్లావ్యాప్తంగా పోలీసులు రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు.రహదారి భద్రత హెల్మెట్, సీటు బెల్టులు తప్పనిసరి; డ్రంక్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు.సైబర్ అవగాహన: ఫేక్ లింక్స్, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా బ్లాక్‌మెయిల్ పై జాగ్రత్త.మహిళల భద్రత “శక్తి” యాప్ ద్వారా అత్యవసర సమయంలో పోలీసులకు సమాచారాన్ని అందించవచ్చు.జిల్లా పోలీస్ అధికారులు ప్రజల భద్రతకు సన్నిహితంగా పనిచేస్తున్నారు.

## రజక ఆకాంక్ష సభ - 3ను ఘన విజయవంతం చేద్దాం

--రజక సమాజ ఐక్యత - హక్కుల సాధన దిశగా మరో బలమైన అడుగు



--విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23–రజక సమాజ సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న “రజక ఆకాంక్ష సభలు” రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి సావిత్రి ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్నాయి. రాజమండ్రి, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లో ఈ సభలు ఉత్సాహభరితంగా పూర్తయిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో, రాబోయే అక్టోబర్ 26, 2025 (ఆదివారం) న ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో “రజక ఆకాంక్ష సభ – 3” ఘనంగా నిర్వహించనున్నట్టు టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, నంద్యాల జిల్లా రజక సేవా సంఘం గౌరవ అధ్యక్షులు జూటూరు వెంకటేశ్వర్లు, రైల్వే శ్రీనివాసులు, అధ్యక్షులు కొర్రపోలురు నాగరాజు, ప్రధాన కార్యదర్శి కౌలూరు శ్రీనివాసులు, సుకుమాంబ కుమారి తెలిపారు.రజక సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న నంద్యాల జిల్లా రజక సేవా సంఘం తరపున రాష్ట్ర చైర్పర్సన్ శ్రీమతి సావిత్రి ఆహ్వానం మేరకు నంద్యాల జిల్లా రజక నాయకులు, సోదరులు, సోదరీమణులు ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రజక సమాజ ఐక్యతకు, హక్కుల సాధనకు ఈ సభ ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. సమాజానికి బలమై నిలిచేలా అందరూ సమష్టిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విశేష విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బాల రంగయ్య, మంజీరా సీడ్స్ మద్దిలేటి, మల్లయ్య, ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగజ్జనని నగర్ లో రోడ్లు – వీధి కాలువలు వెంటనే నిర్మించండి

-- జిల్లా సిపిఐ నాయకుల డిమాండ్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23--నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్ (6వ వార్డు)లో రోడ్లు, వీధి కాలువలు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. లేఅవుట్లు లేవని కారణం చూపుతూ మౌలిక వసతులు కల్పించడంలో కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు.ఈ మేరకు సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న గారికి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి.మురళీధర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, వార్డు ప్రజలు వలి రమణ, మౌలిసా, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ ? నంద్యాల పట్టణంలో 42 వార్డులు ఉన్నప్పటికీ అనేక ప్రాంతాలు లేఅవుట్ల పేరుతో నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, పన్నులు వసూలు చేస్తూ రోడ్లు, కాలువలు నిర్మించడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. ప్రజల సమస్యలను గుర్తించి మౌలిక వసతులు కల్పించాలని, లేకపోతే ప్రజలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.




## కర్నూలును స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించండి


జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి

విభారే న్యూస్‌కర్నూలు, అక్టోబర్ 23: కర్నూలును స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దడానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మునిసిపల్ కమిషనర్ ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కర్నూలు స్మార్ట్ సిటీ కి సంబంధించి జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీ గా తీర్చిదిద్దేందుకు చేపట్టాల్సిన పనులపై జాయింట్ కలెక్టర్, ఇతర శాఖల అధికారులతో చర్చించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ రోడ్ల అభివృద్ధి, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్, నీటి సరఫరా వ్యవస్థ, పార్కుల అభివృద్ధి తదితర అంశాలకు సంబంధించి పూర్తి వివరాలతో యాక్షన్ ప్లాన్ రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు.. అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతరత్రా ఏ విధంగా నిధులను వినియోగించుకోవచ్చో కూడా ఈ యాక్షన్ ప్లాన్ లో పొందుపరచాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, కర్నూలు నగర పాలక సంస్థ ఇంచార్జ్ ఎస్ ఈ శేష సాయి, ఇతర సిబ్బంది, నేషనల్ హై వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉర్దూ విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ మెటీరియల్---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23 రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం పదవ తరగతి విద్యార్థుల కోసం మైనారిటీ మంత్రిత్వ శాఖ ప్రత్యేక స్టడీ మెటీరియల్ ను మంత్రివర్గం ఎన్ఎండీ ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం) రూపొందించిన పుస్తకాల ద్వారా విద్యార్థులు ఉచిత విద్య మరియు శిక్షణ పొందగలరని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ పుస్తకాలు రాష్ట్రంలోని అన్ని ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు నవంబర్ 5 లోపు పంపిణీ చేయబడతాయని సి ఈ డి ఎం సంచాలకుడు యాకుబ్ భాష తెలిపారు. మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యలో, ప్రభుత్వ ఉద్యోగ పరీక్షల్లో విజయం సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి, సిఈడిఎం అధికారులు పాల్గొన్నారు.



## నిబద్ధతకు ప్రతీక బొజ్జ వెంకటరెడ్డి-- ఘనంగా 23 వ వర్ధంతి



-- విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 23–రాష్ట్ర రాజకీయ, సామాజిక రంగాల్లో చిరస్మరణీయ సేవలందించిన ప్రజానాయకుడు బొజ్జ వెంకటరెడ్డి గారి 23వ వర్ధంతి సందర్భంగా గురువారం నంద్యాల బొజ్జ వెంకటరెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం జరిగింది.ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ బొజ్జ దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, రాయలసీమ సాగునీటి సాధన సమితి ప్రతినిధులు, రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ బొజ్జ వెంకటరెడ్డి గారు గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ ప్రగతికి అంకితభావంతో సేవలందించిన మహనీయుడని, ఆయన జీవితం నిబద్ధత, నైతికతకు ప్రతీక అని అన్నారు. సర్పంచ్‌గా ప్రారంభమైన ఆయన ప్రజాసేవా ప్రయాణం శాసనసభ, పార్లమెంట్ స్థాయికి ఎదిగి ప్రజల మనసుల్లో నిలిచిందని గుర్తు చేశారు.శ్రీశైలం కుడికాలువ గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం కోసం చేసిన కృషి రాయలసీమ రైతులకు వరమైందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బొజ్జ వెంకటరెడ్డి సేవలను స్మరించుకుంటూ ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక స్మారక పత్రాన్ని విడుదల చేశారు.

## అఖండ జ్యోతి ప్రజ్వలన చేసిన చిన్ని ప్రకాశం శెట్టి దంపతులు..



విభారే న్యూస్ అక్టోబర్ 23 ఎమ్మిగనూరు..స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి, నగరేశ్వర స్వాముల దేవస్థానం నందు కార్తీక శుద్ధ పాడ్యమి 22 వ తేదీ బుధవారం నుండి కార్తీక పూజలు ప్రారంభమైనాయి. అందులో భాగంగానే బుధవారం సాయంత్రము దేవస్థానం నందు శ్రీమతి చిన్ని నాగరత్నమ్మ, చిన్ని ప్రకాశం శెట్టి దంపతులచే అఖండ జ్యోతి ప్రజ్వలించడం జరిగినది. ఈ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగినది. ఈ కార్యక్రమం నందు ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ప్రతాప్ శ్రీకాంత్ చే చిన్ని ప్రకాశం దంపతులను సన్మానించారు.

## సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల,లో మరో మైలురాయి..

విభారే న్యూస్ అక్టోబర్ 23 ఎమ్మిగనూరు..సెయింట్ జాన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎమ్మిగనూరు తరపున నేడు ప్రముఖ శిక్షణా సంస్థ స్కిల్ డ్రైజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ తో ఒక మెమోరండం ఆఫ్ అండర్స్టాండింగ్ కుదిరింది.ఈ ఎం ఓ యు ద్వారా విద్యార్థులకు అధునాతన నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమ ఆధారిత శిక్షణా కార్యక్రమాలు, ఇంటర్న్‌షిప్‌లు, ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్ అవకాశాలు లభించనున్నాయి.గతంలో ఈ సంస్థ కేవలం విశ్వవిద్యాలయాలతో మాత్రమే ఎం ఓ యు లు చేసుకున్నది, అయితే ఇప్పుడు మా కళాశాల ? సెయింట్ జాన్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఎమ్మిగనూరు ఈ సంస్థతో ఎం ఓ యు కుదుర్చుకున్న మా ప్రాంతంలోని తొలి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలగా గర్వంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో స్కిల్ డ్రైజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్. సంస్థ తరపున ప్రోగ్రామ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ రఘు యాదవ్ సెయింట్ జాన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ డా. కె. సుధాకర్ పరస్పరం ఎం ఓ యు పత్రాలను మార్చుకున్నారు.ఈ సందర్భంగా డా. కె. సుధాకర్ మాట్లాడుతూ“ఈ ఒప్పందం ద్వారా మా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఇది గొప్ప అవకాశం.ఈ భాగస్వామ్యం ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ ట్రైనింగ్,పరిశ్రమ పరిజ్ఞానం, ఉద్యోగావకాశాల మార్గం మరింత విస్తృతం అవుతుంది,”అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అకడమిక్ ఇన్‌చార్జ్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190